# ★ కవిత్వం పిచ్చి ★

★ బి. ఆర్. రావు ★

ఉన్మాదరావు పెద్దకవి అయిపోయి గొప్ప పేరు ప్రతిష్ఠలు సంపాదించటమే తన జీవితాశయమని నాతో చెప్తుండేవాడు.

గొప్పకవి అయిపోయి తనపేరు శ్రీశ్రీశ్రీ 'ఉన్మాద్' అని వెలిగిపోతూంటే తాను కళ్లారా చూడాలనీ, రవీంద్రనాథ ఠాకూరుకుమల్లే నోబెల్ ప్రైజు గడించాలనీ నాతో చెప్పిచెప్పి నాచెవులు తెగకొరికేసేవాడు. ఒక్క నాతోనే కాదు! తనకు కనిపించిన మిత్రునితోనల్లా ఇదే గోల!

అయితే కవి అయిపోవాలంటే ఏమిటి చెయ్యాలో తనకి తెలీదు. అందుకని అందరి సలహాలు అడిగి తెల్సుకొనేవాడు. మా వూరి తెలుగు పండితుడు జొగ్గావధానిగారిని సలహా అడిగేడు.

'కవనం రాయాలంటే, 'ఛందస్సు' నేర్చుకోవాలరా అబ్బీ!' అన్నాడు పండితుడు ముక్కుపొడుం చిటా పట్టిస్తూ.

'చిత్తం!' అని మనవాడు నానా తంటాలు పడీ 'ఛందస్సు' నేర్చుకున్నాడు. చిన్నచిన్న ఆటవెలదులు, మాలకందలు, చంపకాయలూ ఏవేవో అల్లటం నేర్చుకున్నాడు.

రాసిన పద్యాలన్నీ ఓ తెల్లకాగితం మీద జాగ్రత్తగా రాసి అరుకానుల కవరులో పెట్టి, 'ఒకవ్వాడు పబ్లిష్ చెయ్యకపోతే తిరిగి పంపించి వేయుడు' అని సంపాదక మహాశయునికి వుత్తరం రాస్తూ మరో ఆరుకానల స్టాంపుకూడా ఆకవరులో పెట్టి పోస్టు చేసేవాడు.

మరుచటినెల తన కవిత్వం తనముందే ప్రత్యక్షమయ్యేది. ఉన్మాద్ చింతాకులితస్వాంతుడై ఏలాగరా కవిత్వం వస్తుంది! అని దీర్ఘాలోచన చేశాడు.

'ఉన్మాద్' ఆ సాయంకాలమే 'చిత్రగుప్త' పేజీలు తిరగేశాడు. అందులో 'నీకేం? నాకేం?' అన్న శీర్షికతో వెలుగుతూన్న భావకవిత్వం చూశాడు. చదివేడు బోధపడలేదు. మళ్ళీ చదివాడు.

'ఓహో! ఇంతేనా! మనమూ ఇలాంటిదే రాద్దాం' అని 'రాకేం?-పోకేం? అన్న హెడ్డింగుతో


పారగన్ టాకీసులో

28-5-43 శుక్రవారం మొదలు

"హరిశ్చంద్ర"

(కన్నడము)

- సుబ్బయ్య నాయుడు
- లక్ష్మీబాయి
- నాగేంద్రరావు
- బి. ఎస్. రాజయ్యంగార్

నటించినది

*City Release by:—*

M/s Bharathi Films,
Madras.



* "శ్రీవిస్ ఆమ్లా" తలనూనెనే తప్పక వాడండి. *

ఏదో చెత్తకయిత్వాన్ని సృష్టించి అది తప్పకుండా పడితీరుతుందన్న ధీమాతో ఒక మేగజీనుకు పంపించేశాడు.

ముందుగానే సరదాకొద్దీ మిత్రులకందరికీ 'చాల్' చేశాడు.

నేనొక మిత్రుణ్ణి కదూ ! నాకూ టిఫినిప్పించాడు ఎప్పుడూ లేనిదీ.

'ఏమిట్రోయ్! విశేషం?' అన్నాను రసగుల్లా కొరుకుతూ.

చింపిచేటంత ముఖంతో పొంగిపొర్లి వస్తూన్న ఆనందాన్ని పట్టలేక లోలోన ఇముడ్చుకుంటూ, 'ఏమీ లేదు. నా సీసపద్యాలు పడతాయిరా నెక్స్టు మంత్ 'వినోదినీ'లో', అన్నాడు.

నాకు నవ్వొచ్చింది. 'ఎప్పటికో పడతాయని—ముందుగానే యీ హంగామా అంతా... 'ఆలూ లేదూ, చూలూ లేదు; కొడుకు పేరు సోమలింగం అన్నట్టుంది నీ వైఖరి చూస్తే!' అన్నాను. 'భావకవిత్వంరా పడితీరుతుంది' అన్నాడు సగర్వంగా.

మరుసటి నెల 'వినోదినీ' కొనేశాడు. అందులో మనవాడి పద్యాలు లేవు ఈ దఫా కూడా ఆశాభంగమే అయింది.

మనవాడు దాంతో విడిచిపెట్టాడంటారా ? భల్లూకపట్టు!

మావూరి కోవెల పూజారి కవిత్వం రాస్తున్నాడన్న సంగతి మా వాడికి తెలిసింది. పూజారి దగ్గరకెళ్ళాడు. కవిత్వంలోని మర్మాన్ని పూజారి నడిగేడు.

అతనన్నాడు. 'నేటి భావకవిత్వానికి ప్రేయసి ప్రాధాన్యం కాబట్టి, తమరు ఒకానొక ప్రేయసిని సంపాదించి బట్టతలవాడికి మర్దన చేసినట్లు అవిణ్ణి బాగా నఖశిఖ పర్యంతం ప్రేమించి వదిలిపెట్టండి. దెబ్బతో ఆ వియోగాన్ని భరించలేని మీ హృదయంలో కుక్కగొడుగుల్లాగ భావాలు పుట్టుకొస్తాయి. అప్పుడు కవిత్వం రాయటానికి పూనుకోండి...... మరి......ఏదీ! దేవుడి దక్షిణార్థం............' అంటూ చెయ్యి చాచాడు పూజారి.

మనవాడు పొంగిపోయి పూజారి చేతిలో రూపాయి పెట్టాడు. పూజారి రూపాయి మొల్లో

ధాతుపుష్టియు, శక్తివర్ధకము గు
భంగామృతవటి
ధాతుక్షీణత, మలబద్ధకము, స్వప్నస్ఖలనము వీటికి ఉత్కృష్టమైన గుణమును ఇచ్చును. ఇవి రక్తమును, వీర్యమును, అధికపరచి దేహమునకు కాంత్తి ఉత్సాహం కలిగించును.
40 మాత్రలుగల బుడ్డి 1-కి రూ 3.
నపుంసకత్వారి
ఘృతము
ఈ ఘృతమును పురుషలింగముపై రుద్దుటచే, శిథిలమైన నరములకు దారుఢ్యమొసగి, వక్రత, శిథిలత మొదలగువాటిని పరిహరించి శాశ్వతమయిన పురుషత్వము ఏర్పడును.
వెల రూ. 1.
మదనమంజరి ఫార్మసీ,
184, ఫైనాబజారురోడ్డు, మదరాసు.
బెజవాడ ఏజంట్లు:-
శ్రీనివాస మెడికల్ స్టోర్సు, పార్కురోడ్డు.
విశాఖపట్టణము ఏజంట్లు :-
నీలము అండ్ కో., మెయిన్‌రోడ్డు.
కాకినాడ :- లక్ష్మీనారాయణ అండ్ కో.,
మెయిన్‌రోడ్డు.

* "శ్రీవిస్ అమ్మ" తలనూనె పుష్పరసములతో తయారుచేసేంది. *

దోపుకొని, మనవాడి బుర్రమీద శతకోపం బోర్లించి 'శీఘ్రమేవ భావకవిత్వప్రాప్తిరస్తూ' అని శ్లోకం బనాయించి Returning లో మనవాణ్ణి సింహద్వారం దాకా సాగనంపేడు.

మనవాడిక ప్రేయసి అన్వేషణలో దిగేడు.

'ప్రేయసి ఎక్కడ దొరుకుతుంది ?'...... ఆఁ!...Maid Servent 'లచ్చిమి'ని ప్రేయసిగా తీసుకుందాం' అని నిశ్చయించి కార్యరంగంలోకి దిగేడు.

'లచ్చిమీ ! నిన్ను నేను ప్రేమిస్తున్నానే. నన్ను నీవు ప్రేమతో చూడూ ?'

'ఛీ! ఛీ!! నోరుముయ్యండిబాబూ ఇంత సిన్న పిల్లలు మీకెందుకీ పాడు బుద్ధులు !'

'అదికాదే, చూడూ !......ఆఁ!......తెలిసిందా ?' అని ఒక రూపాయి చూపించేను.

లొంగిపోయింది లచ్చిమి.

మనవాడు లచ్చిని కౌగలింపులు, ముద్దులు కురిపించేవాడు, రహస్యంగా కొన్నాళ్ళవరకు.

ఒకసారి వాళ్ళ నాన్న కంటబడింది లచ్చిని ముద్దుపెడుతుండగా.

అతను వుగ్రమూర్తి అయ్యాడు, కుమారుణ్ణి నాలుగు ఎడాపెడా తన్నేడు. లచ్చిమిని పనిలోంచి లాగేడు. మనవాడు లక్ష్మి వియోగాన్ని భరించలేక కుమిలిపోయి,

'ఈవియోగ భరంబు నేనెట్టులోర్తు, ప్రేయసీ నీదు తలపైని పేడతట్ట అక్కటా! కానరాదయ్యె...' అని రాసి మేగజీన్‌కి పంపించాడు అదికూడా బుట్టదాఖలా అయింది.

దాంతో మనవాడు విసిగి వేసారి కవిత్వం పిచ్చిని విరమించుకున్నాడు.


ఫేమస్ ఫిలిమ్స్ & స్టార్ కంబైన్సు
వారి అపూర్వ తెలుగు చిత్రం::

★ భానుమతి ★ శాంతకుమారి
★ అద్దంకి ★ సూర్యకుమారి
మొదలగువారు నటించిన




"కృష్ణప్రేమ"

ఈ దిగువ కేంద్రాలలో
విజయవంతముగా నడుస్తున్నది!

■

బెజవాడ, బందరు, ఏలూరు,
కాకినాడ, విశాఖపట్టణం, గుడివాడ,
అనకాపల్లి.

■

ఇంకా ముఖ్యకేంద్రాల్లో విడుదలకై నిరీక్షింపుడు.

■

ఆంధ్ర జిల్లాలకు డిస్ట్రిబ్యూటర్సు
ఫేమస్ ఫిలిమ్సు
సర్క్యూట్,
నెల్లూరు :: బెజవాడ